01ATP27f.qxd:01ATP27f.qxd 28/10/23 11:19 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 అక్టోబర్ 2023 పేజీలు : 04


# ఘనంగా అంబెద్కర్,ఫాదర్ ఫెర్రర్ విగ్రహావిష్కరణ

## - అంబెద్కర్,ఫెర్రర్ విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి ఉషాశ్రీ చరణ్,మాంచో ఫెర్రర్





విగ్రహావిష్కరణకు వ్వాలీగా వెలుతున్న దృశ్యం , విగ్రహావిష్కరణలో పాల్గొన్న దృశ్యం

**కంబదూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:**
మండలం అండేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబెద్కర్,ఫాదర్ ఫెర్రర్‌ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఎస్సీ కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి ఉషాశ్రీ చరణ్,ఆర్డిటీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మాంచోఫెర్రర్ ముఖ్య అతిదులుగా హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన అంబెద్కర్,ఫాదర్ ఫెర్రర్ విగ్రహాలను అవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.తొలుత వారికి అండేపల్లి ఎస్సీ కాలనీ వాసులు కలసాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహోన్నతవ్యక్తి అంబేద్కర్ అమితే, కరువు జిల్లాలో ఆర్డిటీ అనే స్వచ్చంద సంస్థ ద్వారా నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అనంతపురం జిల్లా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మరోక వ్యక్తి ఫాదర్ ఫెర్రర్ అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అండేపల్లి ఎస్సీ కాలనీ వానులు,గ్రామస్తులు,ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

# ఎస్ఎస్ఆర్-2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**
అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం ఎస్ఎస్ఆర్-2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా జిల్లాలో 19,77,660 మంది ఓటర్లు వున్నారన్నారు. జిల్లాలోని 2,213 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,85,652 మంది, మహిళా ఓటర్లు 9,91,776 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 232 మంది వున్నారన్నారు. ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో భాగంగా ఓటర్ల జాబితాలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు వుంటే డిసెంబర్ 9వతేదీలోపు తెలియచేయాలన్నారు. అర్హులై వుండి ఎవరికైనా ఓటరు జాబితాలో పేరు రాకపోయినా, వారి పేరు తొలగించినా ఆన్‌లైన్ ద్వారా కూడా క్లెయిమ్స్, అభ్యంతరాలు తెలియచేవచ్చున్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్ఒలు డ్రాఫ్ట్ పబ్లికేషన్లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,29,342 మంది పురుష ఓటర్లు, 1,29,456 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,58,826 మంది ఓటర్లు వున్నారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 259 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,08,848 మంది పురుష ఓటర్లు, 1,09,761 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,18,637 మంది ఓటర్లు వున్నారన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో 276 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,32,215 మంది పురుష ఓటర్లు, 1,34,743 మంది మహిళా ఓటర్లు, 76 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,67,034 మంది ఓటర్లు వున్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో 272 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,21,372 మంది పురుష ఓటర్లు, 1,21,186 మంది మహిళా ఓటర్లు, 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,42,583 మంది ఓటర్లు వున్నారన్నారు. శింగనమల నియోజకవర్గంలో 293 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,21,725 మంది పురుష ఓటర్లు, 1,21,699 మంది మహిళా ఓటర్లు, 19 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,43,443 మంది ఓటర్లు వున్నారన్నారు. అనంతపురం నియోజకవర్గంలో 277 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,34,359 మంది పురుష ఓటర్లు, 1,38,295 మంది మహిళా ఓటర్లు, 41 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,72,695 మంది ఓటర్లు వున్నారన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 261 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,14,355 మంది పురుష ఓటర్లు, 1,13,769 మంది మహిళా ఓటర్లు, 5 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,28,129 మంది ఓటర్లు వున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 279 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,23,436 మంది పురుష ఓటర్లు, 1,22,867 మంది మహిళా ఓటర్లు, 10 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,46,313 మంది ఓటర్లు వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రిదేవి, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఈడిటిలు సుజాత, వెంకటేష్, సువర్ణ; రామకృష్ణ, నాగేంద్ర, విజయకుమార్, మునీంద్ర, పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా పబ్లికేషన్‌ను విడుదల చేస్తున్న జిల్లా

# పోలీసుల ఆయుధాలు, సాధనాల పట్ల అవగాహన అవసరం

## జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

అనంతపురం, అక్టోబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి
పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండడం మంచిదని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని ఇండోర్ స్టేడియంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఎనిర్వహించారు. పోలీసులు దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచారు. సుశిక్షుతులైన సిబ్బందితో సందర్శనకు విచ్చేసిన ప్రజలకు, విద్యార్థులకు ఆయుధాల గురించి అవగాహన కల్పించారు. వాటి పని తీరు గురించి ఈ సందర్భంగా విద్యార్థు లకు ఎస్పీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అదనపు ఎస్పీ హనుమంతు, ఏ.ఆర్.డీఎస్పీ మునిరాజు, ఆర్ఐలు కె.రాముడు, కె.హరికృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు త్రిలోకనాథ్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అయుధాల గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఎస్పీ అన్బురాజన్ ,



వ్యాసరచన పోటీల తీరును పరిశీలిస్తున్న ఎస్పీ అన్బురాజన్

# మెరుగైన సేవలు అందించేందుకే మండల కేంద్రాలలో స్పందన కార్యక్రమం

**- అధికారుల్లోనూ బాధ్యత పెరుగుతుంది - కర్నాటక రోడ్డు ప్రమాధ బాధితులకు రూ 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా - జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు**



సమస్యలను వింటున్న కలెక్టర్

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంత ప్రజలు సంతృప్తి చెందేలా వారి సమస్యలను మండల స్థాయిలో పరిష్కారం చూపేందుకు మండల కేంద్రాలలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెంకటసాయి ఐటిఐలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఏపిడి నరసయ్య, హౌసింగ్ పీడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, జిలా్ల అధికారులు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి 152 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రధానంగా హౌసింగ్ సమస్యలపై అధిక శాతం దరఖాస్తులు ప్రజల కలెక్టర్‌కు అందచేశారు. అనంతరం కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పారదర్శక పాలన అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కో మండలంలో " జగనన్నకు చెబుదాం స్పందన కార యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యతం ప్రాధాన్యతతో ఈ కార యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను మండల కేంద్రంలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలను మెరుగైన వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగ మొత్తం ఇక్కడికి రావడం జరిగిందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు వెంటనే వారి సచివాలయాల్లో దరఖాస్తులు సమరి ్పంచి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. గురువారం కర్ణాకటలోని చిక్‌బళ్ళాపురం సమీపంలో ఆగిఉన్న ట్యాంకర్ ను టాటా సుమో ఢీకొన ్న ఘటనలో జిల్లాకు చెందిన 10 మంది దుర్మరణం చెందడం బాధాకరం అన్నారు. మృతుల్లో గోరంట్ల, ఓడీచెరువు మండలాలకు చెందినవారు ఆరుగురు, పెనుగొండ మండలానికి చెందిన వారు ఇద్దరు, చిలమత్తూరు, కొత్తచెరువు మండలాలకు చెందిన ఇద్దరు ఉన్నారన్నారు. ఇలాంటి సంఘటన జరగడం దురుష్టకరమని జిల్లా కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించిందన్నారు. త్వరలోనే వారి కుటుంబాలకు ఆ మొత్తాన్ని అందచేయనన్నుట్లు కలెక్టర్ తెలిపారు. ఇదే సందర్భంలో గత ఎనిమిది నెలలుగా ఓడీచెరువు మండల కేంద్రంలో రేషన్ పంపిణీ అస్థవ్యస్థంగా మారిందని ఎండియూ వాహనం ద్వారా రేషన్ పంపిణీ చేయకుండా రేషన్ షాపులో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుడడంతో వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఓడిసి చెందిన పొగాకు షబ్బీర్ కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. కలెక్టర్ స్పందించి సమస్యను త్వరిగతిన పరిష్కరించాలిని జేసి టిఎస్ చేతన్‌కు సూచించారు. ఈ కార యక్రమంలో తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, సర్పంచ్‌లు బాబా ఫకృద్దీన్, గోవిందు, జగన్‌మోహన్‌చౌదరి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, ఓడిసి టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుమ్మల షామీర్‌బాష, సింగిల్ విండో అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జౌళి బాబాతో పాటు ఐసిడిఎస్ పీడి లక్ష్మికుమారి, సిడిపిఓ వరలక్ష్మి, ఏఓ ఇలియాజ్ అహమ్మద్, హౌసింగ్ ఏఈ హరిప్రకాష్‌రెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏఈ రామసురారెడ్డి, డీటిలు జాకీర్‌హుసేన్, రెడ్డిశేఖర్, ఆర్ఐ నాగేంద్ర, సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాసరెడ్డి, ఏపిఓ సోమశేఖర్‌రెడ్డి, ఏపియం రమణప్పతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా రైతులను ఆదుకోవాలి

## - మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్

**అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త:**
అనంతపురం జిల్లా నీటి ఎద్దడికి గురి అవుతుంది.ప్రస్తుత ప్రభుత్వం యేక్క చేతకానితనం వల్ల నీళ్ల ఎలా వాడుకోవాలో తెలియకపోవడం వల్ల వాటి పట్ల శ్రద్ధ లేకపోవడం అనంతపురం జిల్లా కరువు ఏర్పడే పరిస్థితులు వస్తున్నాయి.ఇప్పటి కూడా సాగునీరు,త్రాగునీరు విషయాలపైన ప్లానింగ్ లేకపోవడం అనంతపురం జిల్లా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.ప్రభుత్వ పెద్దల్ని కోరుకుంటున్నాం జిల్లాలోని అన్ని చెరువులు నీరు నింపాల్సి న అవసరం ఉంది త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే తక్షణం మీరు అలోచించే సందర్భం వచ్చింది పీఏ బిఆర్ కింద ఉరవకొండ,కూడేరు,గార్లదిన్నె,శింగనమల,రాప్తాడు,ధర్మవరం మీదుగా కేనాల్ ఉంది,దీని ద్వారా అన్ని చెరువులకు నీరును వదిలి,త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఉంటాది.అనాటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో హంద్రీనివా 50 టిఎంసిలు సాగునీటి సామర్థ్యంతో ఆరోజున ఈ జిల్లా యేక్క నీటి సమస్య తీర్చడానికి కృష్ణా నది ద్వారా బ్యాక్ వాటర్ తీసుకురావడం జరిగింది.దాదాపు 1000 క్యూసుక్కుల నీరు రావాలి ప్రస్తుతం 200 లేక 300 క్యూసెక్కుల నీరురావడానికి కష్టంగా ఉంది. వర్ష ప్రభావ పరిస్థితి వలన శ్రీశైలం కూడా నీరు చాలా వేగంగా కిందికి పోతున్నాయి.నీటి మట్ట అనుకూలించక పోతే హంద్రినివా నుంచి జీడిపల్లికి నీరు తోడుకోవడానికి హంద్రినివా కెనాల్‌కి ఇబ్బంది వచ్చే ప్రమాదం ఉంది.అనంతపురం జిల్లా రైతు నష్టానికి,కష్టానికి ఓర్చి భూమిని గట్టిగా పట్టుకోని సేద్యలు చేస్తున్నారు.అనంతపురం జిల్లా రైతాంగాన్ని అదుకోవాలని కోరడమైనది,ప్రభుత్వం స్పందించకపోతే అకోటబర్ 30 తారీఖున జిల్లా కలెక్టర్‌ను కలుస్తాం,అప్పటికి సాధ్యం కాకపోతే జిల్లా అన్ని రాజకీయ పార్టీలతో కలసి ఉద్యమ కార్యచరణ చేపడుతామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు. ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్, గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,నగర మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి,బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ సురేస్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం..

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**
నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని అనంతపురం అర్బన్ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని37వ డివిజన్ పరిధిలోని రామ్‌నగర్ క్రాస్‌లో రూ.27 లక్షల వ్యయంతో చేపడుతున్న పార్కు సుందరీకరణ పనులకు అర్బన్ఎమ్మెల్యేఅనంత వెంకటరామిరెడ్డి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. నగర సుందరీకరణలో భాగంగా పార్కులలో మౌలిక వసతుల కల్పనతోపాటు పచ్చదనం పెంపొందించడం, ఆట వస్తువుల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నామన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో నగరంలో అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. ఇప్పటికే ప్రధాన రహదారుల అభివృద్ధి తోపాటు అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీలు ఏర్పాటు వంటి పనులను పూర్తి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ మ హ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్పోరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# స్కాములకు అలవాటుపడిన సైకో జగన్

**- మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు - ప్రజా క్షేత్రంలో వైకాపా విశ్వసనీయతను కోల్పోయింది**

**- గోరంట్ల మాధవ్‌ను వెనుకబడిన వర్గాలు బహిష్కరించాలి - అరాచక పాలనకు చమరగీతం పాడాలి**

**- రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాం.. వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే - మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**
స్కాములకు అలవాటు పడిన సైకో జగన్ ప్రతి దాంట్లో అక్రమంగా డబ్బులు సంపాదించి అపనిందను మాత్రం ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడుపై నెట్టేయాలని చూస్తున్నారని, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపిం చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, శుక్రవారం పట్టణంలో రైతాంగం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పివిఆర్ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షాల గొంతును నొక్కేయ్యాలని చూస్తున్నారని, అందులో భాగంగా చంద్రబాబు ఎటువంటి తప్పు చేయకపోయినప్పటికీ అక్రమంగా అరెస్టు చేశారని, ఆయనకు మద్దతుగా ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేస్తున్నారని, ప్రజలు భాగస్వామ్యం కాకూడదన్న భావంతో కట్టడి చేయాలన్న ఉద్దేశ్యంతో 30యాక్టు 144 సెక్షన్ అమలు పరిచారని, 50 రోజుల్లో తనపై 14 అక్రమ కేసులు నమోదు చేశారని, టిడిపి శ్రేణులపై వందలాదిగా అక్రమ కేసులు నమోదు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. జిల్లాలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, వైకాపా సర్కార్‌లో మాత్రం చలనం లేదన్నారు. నియోజకవర్గంలో 50 రోజుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, వారి మరణం పార్టీకి తీరని లోటన్నారు. నియోజకవర్గ పరిస్థితి చూస్తే ఎన్నికలు సమిపిస్తుండటంతో చంద్రబాబు ఎప్పుడూ వస్తారని ఎదురు చూస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మ ంత్రులు, అవాకులు, చవాకులు పేలుస్తున్నారని ఎవరు కూడా హర్షించరని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజలు చాలా జాగ్రత్తగా గమనిస్తున్నారని నాలుగున్నర సంవత్సర కాలంలో వైకాపా సర్కార్ చేసింది శూన్యమన్నారు. పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ వ్యవహరిస్తున్న తీరు ఆయన మాట్లాడుతున్న తీరుపై సభ్య సమాజం తలదించుకునేలా ఉందని తె లిపారు. ఎంపిగా ఉన్న మాధవ్ నియోజకవర్గంలో పర్యటించిన దాఖలాలు లేవని ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా ఆయన వ్యవహరించిన తీరు పట్ల అసహించుకుంటున్నారన్నారు. మాధవ్, నువ్వు మనిషివేనా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలు ఎదగలేక కోల్పోతారన్నారు. మాధవ్‌ను వెనుకబడిన వర్గాలు బహిష్కరించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. యావత్ బిసి కులాలకు చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రులు అంబంటి రాంబాబు, జోగి రమేష్, ఇష్టాను సారంగా విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజా క్షేత్రంలో అధికార పార్టీ విస్వసనీయతను కోల్పోయిందన్నారు. నాలుగున్నర సంవత్సర కాలంలో అన్ని వర్గాలను నిండా ముంచిన వైకాపా సామాజిక బస్సు యాత్రను చేపట్టడం సిగ్గు చేటు అన్నారు. కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశారేకానీ చిల్లి గవ్వ కూడా మిగులు కూటాయించకుండా ఉత్సవ విగ్రహంలా ఉన్నాయని, ఆరోపణలు గుప్పించారు. మైనార్టీల పక్షపాతి అని చెప్పే జగన్ ముస్లింలపై దాడులు జరుపుకుతున్నారన్నారు. వైకాపా ఆగడాలను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. గతప్రభుత్వం అమలు పరిచిన సంక్షేమ పథకాలను తొలగించారన్నారు. మైనార్టీ సోదరులు పూర్తి స్థాయిలో ఆలోచించాలని వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. రాష్ట్రంలో నిరసన వ్యక్తం చేసిన, మాట్లాడినా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తే అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులు ఆలోచించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే అని, అధికారం చేపట్టిన తర్వాత అగ్రవర్ణాలకు సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు. విదేశీ విద్య వైకాపా సర్కారు నీరు గార్చిందని, గతంలో 10 లక్షలు ఇచ్చే వారని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ గురించి విద్యార్థులు చంద్రబాబు అక్రమ అరెస్టు తదితర విషయాలపై మాట్లాడాల్సి న అవసరం ఉందనానరు. కారోపరేషన్ ద్వారా 2.34లక్షల మందికి తర్ఫీదు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. సర్టిఫికెట్లతో వచ్చి నిరసన వ్యక్తం చేసినా ఈ ప్రభుత్వానికి బుది ్ధ రాలేదన్నారు. చంద్రబాబు మనస్తత్వం అందరికీ తెలిసిం దేనని ఆయన ఎటువంటి తప్పు చేయలేదన్న విషయం ప్రజలు గ్రహించాలన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు సంపాదించుకున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ మాట్లాడు తున్నారని గుర్తు చేశారు. జగన్ అవినీతి మరకలు అంటించుకున్నారు కాబట్టే ప్రతిపక్ష పార్టీల నాయకులకు కూడా ఆ మరకలు అంటించాలీన్న కుట్రతోనే ఈ రకమైన అక్రమమైన కేసులు బనాయించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిలో ఉలికిపాటు, భయం, వెంటాడు తున్నాయని ఎద్దేవా చేశారు. నారా భువనేశ్వరి మాట్లాడుతున్న తీరుతో స్వర్గీయ నందమూరి తారక రామారావు మళ్లీ ప్రజల్లోకి తెచ్చే విధంగా ఉందికాబట్టే అధికార పార్టీలో ఉలికిపాటు మొదలైందని ఆరోపించారు. రెట్టింపు ఉత్సా హంతో పనిచేస్తామని వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు హరి ప్రసాద్, నాయకులు డైమండ్ ఇర్ఫాన్, తాటిచెర్ల బాబుసాబ్, రాజశేఖర్, చంద్రశేఖర్, బాదెం శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





పట్టణంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం,సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

## మిస్డ్ కాల్ చేయండి.. ఓటరుగా నమోదు కండి

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జిల్లా కన్జూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ చల్లా కిషోర్ చౌదరి

మిస్డ్ కాల్ చేయండి, ఓటరుగా నమోదు కండి అని యువతీ యువకులకు రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, అనంతపురం జిల్లా కన్జూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ చల్లా కిషోర్ చౌదరి పేర్కొన్నారు. 18 సంవతసర్రాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి, భారతదేశపౌరుడుగా అది మన హక్కు ఓటు నీ హక్కు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పవిత్రమైనది కావున తప్పకుండా నమోదు చేసుకోవాలని సామాజిక సేవకుడు చల్లా కిషోర్ చౌదరి, అందరికీ అవగాహన కల్పించారు. చాలా మంది యువత ఓటరు నమోదుకు ముందుకు రాకపోవడంపై భారత ఎన్నికల సంఘం యువతను ఆకర్షించుటకు మిస్డ్ కాల్ నెంబర్ 8367797101కు మిస్డ్ కాల్ చేస్తే ఓటరుగా నమోదు ప్రక్రియ మొదలవుతుందని, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇది అక్టోబర్ 31 చివరి దినం కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లోని యువతీ, యువకులు ఉపయోగించుకోవాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి నట్టు చల్లా కిషోర్ చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, ఓబుళరాజు, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు చట్టాలపై అవగాహన సదస్సు

బెలుగుప్ప, అక్టోబర్ 27 ప్రభాతవార్త



గ్రౌండ్‌లో పోలీసు తుపాకీని ఎలా వాడాలని చూపుతున్న ఎస్ఐ రామకృష్ణ

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం లో జిల్లా పరిష్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి అవగాహన సదస్సును ఎస్ఐ రామకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఫోక్స్ చట్టం, దిశ యాప్, నేరాల ఆర్టికల్స్ గురించి తుపాకీ గురించి, కానిస్టేబుల్ తుపాకి గురించి విద్యార్థిని విద్యార్థులకు పని చేసే పరికరాలపై సలహాలు సూచనలు తెలియజేశారు. అందులో భాగంగా పోలీస్‌స్టేషన్ గ్రౌండ్‌లో తుపాకి ఎలా పట్టుకోవాలి, ఎలా పేల్చాలని కూడా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, నాగరాజు, ఇమామ్‌సాబ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో పోలీసులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



విద్యార్థులతో ఎస్ఐ సుధాకర్

ప్రపంచ పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా నారాయణ పాఠశాల విద్యార్థులు కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. వీరికి సబ్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, సిబ్బంది నుంచి ఘన స్వాగతం లభించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌తో కూడా బాగా సంభాషించి ప్రశంసలు అందుకున్నారు.

## ఆటో బోల్తా విద్యార్థులకు గాయాలు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు

పట్టణంలో నారాయణ టెక్నో పాఠశాలకు ఆటోలో వెళ్తున్న విద్యార్థులకు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం స్థానిక బళ్లారి రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఐదుగురు విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో అనంతపురం తీసుకెళ్లారు. గాయపడిన వారిలో విహాస్, రోహన్, తన్వి చిన్నారులున్నారు. వీరంతా ఒకటి, రెండు తరగతిలో చదువుతున్న విద్యార్థులు ఇంటి నుంచి ఆటోలో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి చికిత్స అందించారు. కళ్యాణదుర్గం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మిరప పంటను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారులు

కంబదూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:



మిరప పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని మర్రిమాకులపల్లి, ఓబగానపల్లి,ఒంటారెడ్డిపల్లి గ్రామాలలో శుక్రవారం అనంతపురం ఉద్యాన సహాయ సంచాలకులు నరసింహారావు మిరప తోట పంటలను మండల ఉద్యానవన శాఖాధికారి గౌసియాతో కలసి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ 2023-2024వ సంవత్సర కాలంలో ఖరీఫ్ సీజన్‌లో భాగంగా ఈ క్రాప్ బుకింగ్‌లో మిరప పంట సాగు విస్తీర్ణం ఎంతెంత నమోదు కాబడిందన్న విషయమై ఏపి రాష్ట్ర హార్టికల్చర్ కమిషనర్ అదేశాల మేరకు పరిశీలించామని తెలిపారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన ఉందా..

- శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

పెనుకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త



శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

రాష్ట్రంలోప్రజాస్వామ్య పాలన ఉందా అంటూ శ్రీ సత్యసాయిజిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. గోరంట్లకు చెందిన విలేఖరి ఈశ్వర్‌పై పట్టణ నడిబొడ్డున కొందరు రౌడీలు కర్రలు, కత్తులతో విచ్చల విడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం శోచనీయమన్నారు. విలేకరులపై దాడులకు పాల్పడడం దారుణం, హేయమైన చర్య అన్నారు. అన్యాయంగా భౌతిక దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోందని ధ్వజమెత్తారు. విలేఖరికి రక్షణ లేదు, ప్రజా ప్రతినిధులకు రక్షణ లేదు, సామాన్య ప్రజలకు పరిస్తితి ఏంటని ఆయన ప్రశ్నించారు.

## ప్రజాసంక్షేమం కోసమే గడపగడపకు

హిందూపురం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపికావేణు

ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ చలివెందుల గ్రామంలో ఆమె గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో ఏకపక్షంగా వ్యవహరించేదని జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారు సమాన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ రెండుమార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికి ఇప్పటి వరకు ప్రజలతో ఏనాడు మమేకం కాలేదని ఆయన నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి పరిమితమయ్యారని ఆరోపించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి అక్కడే విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. ఇక గ్రామంలో పర్యటిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలిపిన సమస్యలను అధికారులకు తెలియచేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ స్వర్ణలత, సర్పంచు ఉపేంద్రరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

హిందూపురం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులతో నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో జరిగిన అరాచకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బాబు రావాలి అనే నినాదంతో పెద్దఎత్తున ప్రచారాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వైసిపి నాలుగేళ్ల కాలంలో టిడిపి నాయకులు, కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. అదేవిధంగా నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్య క్రమానికి మద్దతుగా పట్టణంలోని ఎన్‌టిఆర్ కూడలి వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నిజం గెలవాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, కొల్లకుంట అంజనప్ప, చంద్రమోహన్‌యాదవ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుకొండ ఎమ్మెల్యే దాడి చేయించారు

### - కుటుంబసభ్యుల ఆరోపణ

హిందూపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న కుటుంబసభ్యులు

గోరంట్లలో శుక్రవారం ఉదయం స్థానిక విలేఖరి అయిన ఈశ్వర్‌పై గుర్తుతెలియని దుండగులు దాడి చేసిన సంఘటన వెనుక పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హస్తముందని బాధితుని కుటుంబీకులు తీవ్రంగా ఆరోపించారు. గోరంట్ల నుండి హిందూపురం ప్రభుత్వాసుపత్రికి క్షతగాత్రున్ని ఇక్కడికి తీసుకొచ్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. ఈ సందర్భంగా భార్య, కుమార్తె, తదితరులు మీడియాతో మాట్లాడుతూ శంకర్‌నారాయణ గుండాలను పంపించి హత్యాయత్నానికి ప్రయత్నించారని ఆరోపించారు. కొన్ని నెలల కిందట కూడా ఎమ్మెల్యే మనుషులు దాడి చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలను మీడియా పూర్వకంగా వెలుగులోకి తెచ్చినందుకు కక్షగట్టి ఇంత దారుణానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్ముంటే నేరుగా ఎమ్మెల్యేనే వచ్చి ఎదుర్కోవాలని, గుండాలను పంపించడం చేతగానితనమని విమర్శించారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్న సెబ్ పోలీసులు



కర్ణాటక మద్యం దృశ్యం

కంబదూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:

శెట్టూరు మండలం సమీపంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు కంబదూరు సెబ్ సిఐ మోహిద్దీన్ భాషా,అనం తపురం సిఐ శ్రీనివాసు లు మీడియాకు తెలిపారు.నిందితుని వద్ద నుంచి 480 కర్ణాటక మద్యం ప్యాకెట్లను ఒక ద్వీచక్ర వాహనాన్ని స్వాదినం చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## ఎస్సీ,ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో నివాళులు



నివాళులర్పిస్తున్న దృశ్యం

కంబదూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:

మండలంలోని అండేపల్లి గ్రామంలో నూతనంగా ఆవిష్కరించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,ఫాదర్ ఫెర్రర్ విగ్రహాలను ఎస్సీ,ఎస్టీ జేఏసి దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జేఏసి మండల అధ్యక్షులు డాబా రమేష్,ఎరుకల సంఘం మండల అధ్యక్షులుగాలి గంగన్న,పోతన్న పాల్గొన్నారు.

## షోషియల్ మీడియా విలేకరిపై విచక్షణారహితంగా దాడి- తీవ్ర గాయాలు

గోరంట్ల,అక్టోబర్ 27,ప్రభాతవార్త:



ఈశ్వర్‌కు చికిత్స అందిస్తున్న వైద్యులు

గోరంట్ల విలేకరి ఈశ్వర్‌పై గుర్తు తెలియని ఆరుగురు వ్యక్తులు శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో సిటిసి సినామా థియేటర్ వద్ద ఉన్న హోటల్లో కర్రలతో దాడి చేయడంతో తలకు బలమైన గాయాలతో పాటు కుడి కాలుపై తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెలితే ఉదయం 6.45 గంటల ప్రాతంలో ఈశ్వర్ సిటిసి సినిమా థియేటర్ వద్ద అజంతా హోటల్ వద్దకు చేరుకున్నాడు.కొద్దిసేపు అక్కడ ఉండగా హోటల్ ఉదురుగా ఉన్న పూల దుకాణం వద్ద కొందరు గోడవ పడుతుండడంతో అక్కడికి చేరుకున్న ఈశ్వర్ ఫోటోలు తీయడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న కొందరు ఏయ్ ఎందుకు తీస్తున్నావంటూ కర్రలు చేతపట్టుకోని తరుముకుంటు వెంటపడ్డారు.విషయం గ్రహించిన ఈశ్వర్ పరుగున హోటల్లోకి ప్రవేశించాడు.ఆరుగురు వెంబడిస్తూ హోటల్లోకి ప్రవేసిస్తూ వారిలో ఒకరు బయట నిలబడి ఎవరైనా విడియేలు తీస్తే వారిని కోబతామంటూ హెచ్చరిస్తూ బయట నిలబడ్డారు.లొనికి వెల్లిన వారు ఈశ్వర్‌ను కర్రలతో ఇష్టాను సారం భాదినట్లు ప్రత్యేక్ష సాక్షులు వెల్లడించారు.టేబుల్ కింద దాక్కున్నా బయటకు లాగి ఇష్టారాజ్యాంగా భాదినట్లు హోటల్ నిర్వకులు వివరించారు.కొట్టకండి అంటూ ఎంత వేడుకున్నా వదలకుండా దాడి చేశారు,ఆ ఘోరం చూడలేక భయాందోళనతో తాము బయటకు వచ్చేశామని కొందరు తెలిపారు.దాడి అనంతరం వారిలో నలుగురు ఒక గుంపుగా మరో ఇద్దనరు ప్రధనా రహదారి గుడా నడుచుకుంటూ వెల్లినట్లు అక్కడున్న వారు వెల్లడించారు.ఇదిలా ఉండగా గాయపడిన ఈశ్వర్‌ను కొందు ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అనంతరం మేరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం తరలించగా అక్కడి డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందంటూ చేప్పడంతో అక్కడి నుండి బెంగళూరు ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబీకులు వెల్లడించారు.

## ఘనంగా వీరభద్ర స్వామి రథోత్సవం

అగళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



స్వామిని అలంకరించిన దృశ్యం



అగ్గిని చేతిలో వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మధూడి గ్రామంలో వెలిసిన పురాతన వీరభద్ర స్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాల అనంతరం కూడా వీరభద్రస్వామిని వివిధ రూపాలలో అలంకరించి పూజలు నిర్వహిస్తారు. గురువారం రాత్రి వీరభద్ర స్వామి అగ్నిగుండ మహోత్సవం వైభవంగా జరిగింది. అగ్గిలో ముందుగా స్వామీజీ దిగడం, అనంతరం భక్తులుపాల్గొనడం ఆనవాయితీ. అగ్గిని చిన్నారి చేతిలోకి తీసి బట్టలో వేస్తారు. అనంతరం స్వామిజీ అగ్నిగుండ ప్రవేశ చేస్తారు. అనంతరం భక్తులు ఉపవాసం ఉండి అగ్నిగుండ ప్రవేశం చేసి స్వామికి పూజలు నిర్వహిస్తారు. అ్నగిగుండ ంలో ప్రవేశించే స్వామి సైతం ఉపవాస ఉండి అగ్నిగుండంలో ప్రవేశిస్తారు. అగ్నిగుండంతోపాటు రథోత్సవం కూడా వైభవంగా నిర్వహించారు. స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. రథాన్ని రంగురంగు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామి రథంపై భక్తులు పూలు జల్లడం ఆనవాయితీ. పూలు వేసి మొక్కులు తీర్చుకుంటారు. స్వామి పూజల్లో పాల్గొంటే అన్ని శుభాలు జరుగుతాయని, ఐశ్వర్యం సిద్దిస్తుందని, దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయని భక్తుల విశ్వాసం. ఆలయ మండలి వారు భక్తులకు రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కరణం రాజారావు, ఆలయ మండలి కమిటీ సభ్యులు ఉత్సవ వేడుకల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఎస్ఐ లావణ్య, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను తనిఖీ చేసిన డిఎంహెచ్ఒ

గుత్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



జిల్లా వైద్యాధికారి పరిశీలిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యసిబ్బంది రోగులకు వైద్య నిర్ధారణ పరీక్షలతో పాటు వారికి అవసరమైన వైద్యపరీక్షలు చేయించేందుకు అధికారులతో కలిసి కృషి చేయాలని డిఎంహెచ్ఒ డాక్టర్ దేవి సూచించారు. స్థానిక మున్సిపాలిటీలో శుక్రవారం మున్సిపల్‌చైర్‌పర్సన్‌వన్నూర్‌బీ, కమీషనర్‌శ్రీనివాసులుఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగాలు లేని సమాజస్థాపనకై ప్రభుత్వ ఆశయం మేరకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఉన్నతచికిత్స కోసం పోస్టు కాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది నిర్లక్ష్యంపై 15 మందికి నోటీసులు జారీ - కమీషనర్

గుత్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కమిషనర్

గుత్తి మున్సిపల్ పరిధిలో రీ సర్వే విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డు సచివాలయాల ప్రణాళిక, అడ్మినిస్ట్రేటివ్‌కు సంబంధించి 15 మందికి నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం మేరకు విధి నిర్వహణలో పురోగతి సాధించనందున సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేశామన్నారు. ఈ మేరకు చెట్నేపల్లి, ఎస్ఎస్‌పల్లి, సిపిఐ కాలనీ, నేసే వీధి ప్రాంతాల్లో వున్న వార్డు సచివాలయం సిబ్బందికి నోటీసులు జారీ చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విధుల పట్ల సిబ్బంది అలసత్వం ప్రదర్శించడం పట్ల కఠిన చర్యలు తప్పవని మూడు రోజుల వ్యవధిలో సంజాయిషి ఇవ్వని పక్షంలో వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబాన్ని ఆదుకున్న జివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త : పట్టణ పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పని చేస్తున్న నాగమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న జీవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్‌నాయక్ తన వంతు సహాయంగా రూ.10వేలు నగదును వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ సీఐ హరినాథ్, కౌన్సిలర్ సురేష్, అలెగ్జాండర్, ధనుంజయునాయక్, నాగరాజు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

## సర్వసభ్య సమావేశంకు అధికారులు గైర్హాజరు - మండి పడ్డసభ్యులు

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

మండలం సర్వ సభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరు కానందు వలన తమ సమస్యలను ఎవరికీ విన్నవించుకోవాలని అధికారులు హాజరు కాని సమావశం ఎందుకు నిర్వహిస్తున్నారని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. శుక్రవారం, ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి మజ్జిగ అంజలి అధ్యక్షతన, సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముష్టి కోవెల, వెంకటం పల్లి, గంగినేపల్లి, నాగసముద్రం, పంచాయితీల సర్పంచులు ఎంపిటిసిలు మాట్లాడుతూ.. సమావేశాలకు, కరెంటు మండలస్థాయి, అధికారులు రాకపోగా కిందిస్థాయిసిబ్బంది హాజరయ్యారు. దానిపై సభ్యులుకరెంటు సంబంధించి తమగ్రామాల్లో సమస్యలు తెలియజేయగా, ఆసమస్యలు నాకు తెలియదని, సమాధానమివ్వడంతో సభ్యులుమాట్లాడుతూ.. కరెంట్ ఏఈ సమావేశంలోకూడా హాజరుకాడని, సర్వసభ్యసమావేశాలకు తనకిందిస్థాయి అధికారులు పంపడం జరుగుతుందని ఇలాంటి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కరెంట్ అధికారులపై, సభ్యులు, తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి, గంగావతి, సమాధానమిస్తూ సమావేశం మనకు హాజరు కాని అధికారులపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జిగ అంజలి, జడ్పిటిసి గోవింద్‌రెడ్డి, వైస్, ఎంపిపి రాములమ్మ, ఎంపిడిఓ గంగావతి, ఎమ్మార్వో షాబుద్దీన్, ఈఓ ఆర్‌డి అశోక్, సొసైటీ అధ్యక్షులు దోలా రామచంద్రారెడ్డి, ఎంపిటిసిలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## నీ కృషి అమోఘం

### - నీ గుర్తింపు గ్రామానికే తలమానికం

సోమందేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మధురిమ భాయిని సన్మానిస్తున్న దృశ్యం

ఛాంపియన్ షిప్ సబ్ జూనియర్ ఉమెన్ హాకీలో బంగారు పథకం గెలిచిన మధురిమా భాయిని అభినందించిన వైసిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి. శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి గ్రామానికి చెందిన రవినాయక్ రేణుకాబాయి దంపతుల కుమార్తె ఉమెన్స్ హాకీలో బంగారు పథకం సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక వినాయకనగర్‌లో నివాసం ఉన్న రవినాయక్ ఇంటికి వెళ్లి ఆవేదన పదివేల రూపాయలు అందించి నీకు నేనున్నాను అని అభయమిచ్చారు. పేద విద్యార్థులకు వివిధ కళళలో ప్రావీణ్యం ఉంటుందని, ఐతే అలాంటి పేద విద్యార్థులు బయటకు రాలేక, వారి ఆర్థిక పరిస్థితులు చెప్పుకోలేక వారిలో వారే మథన పడుతున్న విద్యార్థులకు ఆర్డిటీ ఎంతో సహాయ సహకారాలు అందించి మట్టిలో మాణిక్యాలను బాహ్యప్రపంచానికి పరిచయం చేశారని, ఇలాంటి విద్యార్థులకు మనం ఎంతో కొంత చేయుత ఇవ్వాలని, మన జాతీయ క్రీడ హాకీని ప్రోత్సహించాలని, పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలన్నారు. రమాకాంత్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, నరసింహమూర్తి, గోవిందమ్మ, శీనా, పార్థసారధిరెడ్డి, ఆదిమూర్తి, మధురిమ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలను దిక్కరిస్తున్న అధికారులపై రైతుల ఆవేదన

సోమందేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



అధికారులతో మాట్లాడుతున్న రైతులు

గతంలో అధికారులు చేసిన తప్పుకు తాము బలైపోతున్నామని, సర్దుబాటు చేసి న్యాయం చేయమని అడిగినా అధికారులు పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయిస్తే, దానిని కూడా ధిక్కరించి తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలో 2006-2007 సంవత్సరంలో 44వ నెంబర్ జాతీయ రహదారికి నేషనల్ హైవే అధికారులు రైతులవద్ద నుంచి భూములు సేకరించారు. నల్లగొండరాయుని పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణప్ప, వెంకటేశ్వర ప్రసాద్‌లకు చెందిన రైతుల సర్వే నెంబర్ 35లో 11.34 సెంట్‌లలో పొలం ఉండగా 44వ జాతీయ రహదారికి 4.25 సెంట్లు పొలం తీసుకున్నారు. అయితే అధికారులు తప్పిదం వల్ల సబ్ డివిజన్ స్కెచ్‌లో జాతీయ రహదారి మిగిలిన పొలంలో వెళ్తున్నట్టుగా ఉంది. ప్రస్తుతం రైతు భూమి జాతీయ రహదారిలో ఉన్నట్లుగా సబ్ డివిజన్ స్కెచ్ తప్పులు తడకగా తయారు చేశారని రైతులు తెలిపారు. ఈ విషయంపై గత ఐదు సంవత్సరాలుగా సబ్ డివిజన్ స్కెచ్ మార్చాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయామని చివరకు ఈ విషయంపై హై కోర్టు నాశ్రయించి స్టే తీసుకొచ్చామని న్యాయస్థానం వారు సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఈ వివాదం కోర్టులో నడుస్తుండగా అధికారులు రైతులను బెదిరిస్తూ రైతు పొలంలో పైప్‌లైన్ వేయడానికి సంసిద్ధమై శుక్రవారం జెసిపి యంత్రాలతో పొలంలోకి వచ్చారన్నారు. ఈ వివాదం హైకోర్టులో నడుస్తుండగా పనులు చేపట్టరాదని అధికారులకు విన్నవించిన తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము పైప్‌లైన్ వేయడానికి వ్యతిరేకం కాదని సబ్ డివిజన్ స్కెచ్‌ను సరిచేసి పైప్‌లైన్ వేసుకోవాలని విన్నవించిన అధికారులు పట్టించుకోలేదన్నారు. కావున అధికారులపై చర్యల కొరకు హై కోర్టుని ఆశ్రయిస్తామని రైతులు పేర్కొన్నారు.

## జర్నలిస్టులపై దాడి అమానుషం

- ఫ్యాక్షన్‌ను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ
- జర్నలిస్టు ఈశ్వర్‌పై జరిగిన దాడిని ఖండించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత

పెనుకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

జర్నలిస్టులపై దాడి అమానుషం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. గోరంట్లకు చెందిన విలేకరి ఈశ్వర్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అవినీతి అక్రమాలు కథనాలు వచ్చాయని, ఆధారాలతో వార్తలు రాస్తే తప్పా..? ఇలా దాడులకు పాల్పడతారా అంటూ ప్రశ్నించారు. గోరంట్లలో ఫ్యాక్షన్‌ని ప్రోత్సహిస్తున్న ఈ ఎమ్మెల్యే ఆగడాలు రోజురోజుకు శృతి మించుతున్నాయని ఆమె తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. నియోజకవర్గంలో ఎవరైనా ప్రశ్నిస్తే ఇలా దాడులు చేస్తామనే సంకేతాన్ని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ ప్రజల్లోకి పంపుతున్నాడని ఆమె ఆరోపించారు. విలేఖరిపై దాడులకు పాల్పడిన వారిని 24 గంటలలోగా అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటామని, జర్నలిస్టులపై దాడి సంస్కృతిని ఇకనైనా మానుకోవాలని ఆమె హితవు పలికారు.

